# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 19 ఏప్రిల్, 2024 | పేజీలు : 06


## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాపన్నపేట మండల పరిధిలోని గాంధారిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఏడుపాయల డైరెక్టర్ రంగ మొల్ల సంజీవరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి విధితమే. ఇట్టి విషయమై మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గురువారం గాంధారి పల్లికి విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంజీవ రెడ్డి కుటుంభాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట మండల సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టులకు ఉపాధి కల్పిస్తాం

**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** లొంగిపోయిన మావోయిస్టులకు ఉపాధి కల్పిస్తామని ములుగు ఎస్పి డాక్టర్ శబరీష్ అన్నారు. గురువారం ములుగు ఎస్పి ఆదేశాల మేరకు పస్రా సిఐ, ఎస్ఐ పస్రా పోలీస్‌స్టేషన్ పరిధిలో మొద్దులగూడెంలోని మావోయిస్టు రాష్ట్ర నాయకుడు కొయ్యడ సాంబయ్య( అజాద్, గోపన్న) కుటుంబంను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ సాంబయ్య తండ్రి, భార్య యొక్క బాగోగులు అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఎస్పి ఆదేశాల మేరకు సాంబయ్య కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు అందరూ జనజీవన స్రవంతిలో రావాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం తరపున సరైన ఉపాధి అందిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టులకు అవసరాన్ని బట్టి మాట్లాడుతున్నారని హింస ధోరణి అవలంభించడం వలన ఎంతో మంది అడవుల్లో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమనే సిద్ధాంతాలను అవలంభిస్తూ ప్రజలను కింది స్థాయి మావోయిస్టులను తప్పుదోవ పట్టిస్తూ ముఖ్య నేతల మరణాలకు అగ్రనాయకులు కారణమవుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. కొయ్యడ సాంబయ్య లొంగిపోయేటట్లు సహకరించాలని వారి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధించవచ్చనే అపోహ వదిలి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యుల యొక్క బాధ్యత నెరవేర్చే వ్యక్తిగా ఉండాలని కోరారు. ములుగు జిల్లా నుండి అజ్ఞాతంలో సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న నాయకులు, సభ్యులు లొంగిపోవాలని, వారిపై ఉన్న నగదు రివార్డును వారి జీవనోపాధికి కేటాయిస్తామని తెలిపారు.



# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని సీతారాంపురం గ్రామ పరిధిలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూపాలపల్లి, ములుగు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్తన్న మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహ భావం పెరుగుతుందని, క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ప్రతి ఒక్కరిలో అంతర్లీనంగా దాగి ఉండే ప్రతిభ గుర్తించి ప్రోత్సహించాలని అలాంటప్పుడే వారు క్రీడల్లో రాణించగలుగుతారని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు. క్రీడ పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వ్యక్తుల మధ్య అనుబంధాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో రాణించే వారిని ప్రోత్సహిస్తే మంచి క్రీడాకారులుగా ఎదిగి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వర రావు,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మండల అధ్యక్షులు రేపాక రాజేందర్,పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ స్వామి ముదిరాజ్,మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్, కొలి పాక నర్సింగరావు, మండల సీనియర్ నాయకులు మార్నేని ఉపేందర్ రావు, మారపెల్లి బుజ్జన్న, గూడ దేవేందర్ రెడ్డి, మామిడి పులేందర్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్,గ్రామ కమిటీ అధ్యక్షులు పీట్ల రంజిత్,పాశం సర్వేశం,మాజీ ఎంపిటిసి మామిడి సారయ్య, బొల్లెడ్ల ప్రభాకర్ రెడ్డి,దోమల రాజయ్య, కొడారి రవి,ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్,ఎస్టీ సెల్ మండల కార్యదర్శి మేకల పూర్ణచందర్, సయ్యద్ జాఫర్,కాసర్ల రాజు, మద్దెల రాజబాబు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# పేదోడికి జాగా ఇప్పించిన మిల్స్ కాలనీ పోలీసులు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఇటీవల వరంగల్ చింతల్ బ్రిడ్జ్ సమీపంలో ఓ వృద్ధుడి తన కూతురు వివాహం కోసం 1996లో 270 గజాల భూమి ని కొనుగోలు చేసిన స్థలం కబ్జాకు గురైంది. కబ్జాకి పాల్పడినటువంటి వారి పై వరంగల్ పోలీస్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో వరంగల్ సీపీ ఆదేశాల మేరకు కబ్జా చేసినటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఆ వృద్ధుడికి అట్టి తన స్థలాన్ని మిల్స్ కాలనీ పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని బుధవారం అప్పగించారు. ఈ విషయం తెలుసుకున్నటువంటి నగర ప్రజలఅందరూ పోలీసుల పై హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా తమ భూమి తమకు రావడంతో భూ యజమాని ఇక్బాల్, ఆమె కూతురు మిల్స్ కాలని సిఐ మల్లయ్యను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా మీల్స్ కాలనీ సీఐ మాట్లాడుతూ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో భూకబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా నగరవాసులు, పలువురు పేదలు పోలీస్ లు చేసిన న్యాయం పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కేరళ స్కూల్ దేవేందర్ రావు కుమార్తె బర్త్‌డే వేడుకలు



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలోని కేరళ మోడల్ స్కూల్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ దేవేందర్ రావు కుమార్తె మధు చందన పుట్టిన రోజు వేడుకలను పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆమె ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ఆ భగవంతున్ని వేడుకున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్‌పి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** వేసవి దృష్ట్యా ములుగు పట్టణంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ములుగు ఎస్‌పి చొరవతో స్థానిక ఎస్ఐ చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీనిని గురువారం జిల్లా ఎస్‌పి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి మాట్లాడుతూ ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు స్థానిక సిఐ, ఎస్ఐ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని ప్రజలు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా పిల్లలు ముసలివారు అత్యవసరం అనుకుంటే తప్పా ఎండలో బయటకు రాకూడదని తప్పని పరిస్థితులలో గొడుగు, మంచి నీరు వెంట ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ములుగు రవీందర్, ములుగు సిఐ రంజిత్‌కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కుల సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలంలోని రాపెల్లికోట గ్రామానికి చెందిన కాట్రేవుల రాజక్క ఇటీవల ప్రమాదంలో మృతి చెందగా గురువారం గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు.పేద కుటుంబానిక చెందిన రాజక్క కుటుంబ సభ్యులకు యాదవ సంఘం నాయకులు దశదిన కర్మలో పాల్గొని ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు పంచిక మల్లేశ్ యాదవ్,మండల నాయకులు కాటవేన రాజయ్య యాదవ్,యువజన నాయకుడు నవీన్ యాదవ్,గ్రామ శాఖ నాయకులు బట్టి శ్రీనివాస్, రవిందర్ పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యను గెలిపించాలి



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోర సంపూర్ణ మద్దతు ఇవ్వాడం జరుగుతుందని మాదిగలు కడియం కావ్యకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ మాదిగ దండోర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జీ కోటే పద్మయ్య అన్నారు హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రంలో గురువారం తెలంగాణ మాదిగ దండోర వ్యవస్థపక అధ్యక్షులు జన్ను కనుక రాజు మాదిగ ఆదేశాల అనుసారం టియంహెచ్‌డి హనుమకొండ జిల్లా అధ్యక్షులు గన్నారపు సంగీత్ అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ మాదిగ దండోర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జీ కోటే పద్మయ్య విచ్చేసి మాట్లాడుతూ,వంద రోజుల్లో ఎబిసిడి వర్గీకరణ చేస్తామన్న బిజెపి ప్రభుత్వం మాదిగలను మోసం చేశాని అన్నారు.మరోమారు పార్లమెంట్ ఎన్నికల పేరా మాదిగలను మోసం చేయడానికి సిద్దంగా బిజెపి నాయకులు ఉన్నారని బిజెపిని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను మాదిగ ఉపకులాలులు గెలిపించాలని కోరారు.మందకృష్ణ మాదిగ బిజెపి ప్రభుత్వంతో అంట కాగుతూ మాదిగల అస్తిత్వాన్ని తాకట్టు పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమములో తెలంగాణ మాదిగ దండోర రాష్ట్ర కార్యదర్శి కాగిత ప్రసాద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇల్లందుల సమ్మయ్య, రాష్ట్ర కార్యదర్శి దూపాటి న చేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రవన్ పాల్గొన్నారు.

## ఆరూరి సమక్షంలో బిజెపిలో చేరికలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** గ్రేటర్ వరంగల్ పరిధి హసన్‌పర్తిలోని కేవిఎన్ కన్వెన్షన్ హాలులో బీఆర్ఎస్ మాజీ ఎంపిటీసీ, హసన్‌పర్తి మండల ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, ఎర్రగట్టు గుట్ట మాజీ ఛైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి మండలంలోని పలు గ్రామాల నుంచి సుమారు 200 మందికి పైగా వరంగల్ పార్లమెంటు బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేశ్‌లో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ మాట్లాడుతూ.. బీజేపీలో చేరేవారు త్యాగం చేస్తున్నట్లు లెక్క. త్యాగధనులకు స్వార్థ పరులకు మధ్య పోటీ ఇది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే దాని విలువ జీరో. పేదవాళ్ల బతుకులు మరింత బాగుపడాలంటే సుస్థిర పాలన కొనసాగాలంటే అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలన్నారు. నిండు మనస్సుతో నన్ను, మోదీని ఆశీర్వదించాలన్నారు. బీజేపీలో చేరిన వారిలో 66వ డివిజన్ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పార్లమెంటరీ ప్రభారి మురళీధర్, అభినవ్ భాస్కర్, గురుమూర్తి, నాయకులు కుమారస్వామి, కేశవరెడ్డి, జడ్పీటీసీ సునీత, రమేశ్‌గౌడ్, తిరుపతి, రాజేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపి అభ్యర్థి నామినేషన్‌కు తరలిరండి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** భువనగిరి పార్లమెంట్‌కు సిపిఎం అభ్యర్థిగా ఎండి జహంగీర్ ఈ నెల 19న నామినేషన్ వేస్తున్నందున ఈ సందర్భంగా జరిగే నామినేషన్, రోడ్డు షో, బహిరంగ సభ కార్యక్రమానికి జనగామ నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు అభిమానులు తరలి రావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జనగామలోని పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్ర బిందువైన భువనగిరి నుండి సిపిఎం అభ్యర్థిగా జహంగీర్ పోటీ చేస్తున్నాడన్నారు. దేశంలో బిజెపి అనుసరిస్తున్న విధానాలతో ప్రజల స్థితిగతులు మారిపోయాయని, చివరకు భారత రాజ్యాంగాన్ని సైతం రక్షించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సిపిఎం అభ్యర్థుల్ని గెలిపించడం ద్వారా లౌకిక, ప్రజాస్వామ్యం కాపాడడంతో పాటు భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే అవకాశం ఉంటుదన్నారు. భువనగిరిలో జహంగీర్ గెలుపు కాంక్షిస్తూ గురువారం జరిగే సభకు, రోడ్ షోకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్, బాల్నె వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/పర్వతగిరి :** రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసే కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీఓ సంజీవరెడ్డి అన్నారు. పర్వతగిరి మార్కెట్ యార్డు నందు ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతోపాటు చౌటపల్లి ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీఓ సంజీవరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్, మ్యాచర్ మిషన్, టార్పాలిన్లు, కాంటాలు, సెంటర్ నిర్వహణ పుస్తకాలు తనిఖీ చేశారు. అలాగే రైతులకు తాగునీరు, నీడను ఏర్పాటుచేయాలని సూచించారు. తేమ శాతం 18 ఉన్నా కాంటాలు నిర్వహించి మిల్లులకు పంపాలన్నారు. ఎప్పటికప్పుడు మిల్లుల నుంచి ట్రక్ షీట్లు తెప్పించుకొని రైతుల వివరాలను ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్‌లో శుద్ధి చేయించి కాంటాలు పెట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి, సీసీలు కాంతయ్య, రమాదేవి, సుధాకర్, రవీందర్, రాజు, వీఓఏలు కరుణ, అరుణ, మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన గంగం సతీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మృతుల కుటుంబాలను బచ్చన్నపేట సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, కొడవటూర్ మాజీ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల కొడవటూరు గ్రామంలో నడిగట్టు మల్లయ్య, మేక ఎర్ర బీరు మల్లయ్య, ఆత్మారి మల్లమ్మ, ముక్కెర ఐలయ్యలు మృతిచెందగా వారి నాలుగు కుటుంబాలను గంగం సతీష్‌రెడ్డి గురువారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి వారికి ఆర్థిక సహాయం అందించి గంగం మరోసారి తన గొప్ప మనస్సును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మినలపురం కనకయ్య, సీనియర్ నాయకులు కరుణాకర్, యాకంరెడ్డి, కనకచారి, రాజమల్లయ్య, రాంరెడ్డి, యాదగిరి, సిద్దులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలం కొండాపురం గ్రామానికి చెందిన సుమారు 100 మందికి పైగా బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆమె కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకిరాల హరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల వంశీ కృష్ణ, కొండాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖదీర్, కాంగ్రెస్ నాయకులు మదారపు అశోక్, రాదారపు రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్, గాదె రమేష్, బూత్ కన్వీనర్ ఖాదర్ పాషా, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అంగిరేకుల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ మహోత్సవానికి రూ.50,000 విరాళం



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఎస్ఆర్ఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 50,333/వేల రూపాయలు ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రెడ్డి, గారే నర్సయ్య,ఎంపిటిసి రాంచందర్, అశోక్, సీతారామచంద్ర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** సీతారాముల కళ్యాణం బుధవారం జనగామ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగింది. పలు ఆలయాల్లో సీతారాముల విగ్రహాలకు తలంబ్రాలు పోసి వివాహం చేశారు. వేద పండితుల సాక్షిగా ఈ వేడుకలు జరిగాయి. పాతబీటు బజారులు జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. సంజయ్ నగర్ చమాన్ వద్ద రమేష్ దంపతులు సీతారాముల కళ్యాణం నిర్వయించారు. వార్డు కౌన్సిలర్ పాండుతో పాటు వాసవి క్లబ్ ప్రతినిధినులు పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులు, కొత్త బట్టలు, పిండి వంటలు తీసుకొచ్చి హారతి ఇచ్చారు. కళ్యాణం నిర్వయించిన వారు మహిళలకు వాహినాలు అందించారు.

## హాస్పటల్స్ తనిఖీ కోసం ఐదు ప్రత్యేక బృందాలు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 ప్రకారం ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్, అయూష్ హాస్పటల్స్ నియమ నిబంధలు పాటించడం, అనుమతులు తీసుకోవడంపై జిల్లాలో ఐదు ప్రత్యేక బృందాలను కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించినట్లు డిఎంహెచ్ఓ ప్రకాష్‌రాజ్ తెలిపారు. గురువారం ఆయనొక ప్రకటన చేస్తూ ఈ బృందాలకు డిప్యూటీ డిఎంహెచ్ఓ స్థాయి అధికారి నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో రిజిష్టర్ అయినా హాస్పటల్స్‌లోనూ నిబంధనలు పాటిస్తున్నారా..లేదా అనేది పరిశీలించడం జరుగుతుందన్నారు. రిజిష్టర్ అయిన వాటిలోనూ కాల పరిమితి ముగిసిన హాస్పటల్స్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. పరిశీలించిన అనంతరం మెడికల్ యాక్ట్ ప్రకారమే చర్యలు ఉంటాయన్నారు.

# పిఎసిఎస్ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

## రైతుల సొమ్ముతో జల్సాలు కొడుతున్న డైరెక్టర్లపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** రైతులకు అందాల్సిన సొమ్ముతో డైరెక్టర్లు గోవా ట్రిప్పులు వేస్తూ జల్సాలు చేస్తున్నారని, దొంగ జీవోలతో ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకోవాలని, పిఎసిఎస్ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని మాజీ జడ్పిటిసి ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాన్ని పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టలతో కలిసి రైతులకు చెందాల్సిన డబ్బులు గోవా ట్రిప్పులతో దుబారా ఖర్చుకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో కూడా బార్దాన్ బస్తాల అవకతవకలకు పాల్పడ్డ వారిపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో అధికార పార్టీని అడ్డం పెట్టుకొని సొసైటీలో చేసిన అక్రమాల లెక్కలతో సహా బయట పెడతామని అన్నారు. దొంగ జీవోలు, ఫేక్ ప్రొసిడింగ్ కాపీలు సృష్టించి మంగళవారిపేట తండా ప్రజలను అమాయకులను చేసి మోసపూరితంగా ఓట్లు దండుకోవాలని ఉద్దేశ్యంతో రోడ్లు, అగ్రిమెంట్ లేకుండానే కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై కంకర పోయించి రోడ్లు పోయిస్తానని నమ్మబలికారని ప్రజలను మోసం చేయాలని చూసి అధికారం పోయేసరికి ఇప్పుడు ఆ తప్పును అధికార పార్టీ వారి మీద నెట్టడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరి బాబు మాట్లాడుతూ జన జాతర సభకు రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిక్కి మురళి, ఎంపిటిసి విజాకర్, ఎస్‌కే ముస్తఫా, శ్రీనివాస్ యాదవ్, బొబ్బ విద్యాసాగర్, గుగులోత్ కిషన్ నాయక్, రవి, దేవినేని వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ పట్టణ పరిధిలో మల్లన్న సాగర్ ముంపు గ్రామం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామ బీజేపీ నేతలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తిగుల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో చేరిక కార్యక్రమం నిర్వహించగా, డిసిసి అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ నర్సారెడ్డి వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో మెదక్ స్థానం విజయకేతనం ఎగరడం ఖాయమని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి ఒక్కసారైనా కెసిఆర్ కలిసిన దాఖలాలు లేవని చెప్పారు. లక్ష్మాపూర్ ప్రజలకు అండగా ఉండి బాధితులకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ రాజురెడ్డి, నరసింహారెడ్డి, ప్రమోద్ పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై కరుణాకర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం అర్ధరాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మండల కేంద్రమైన మనోహరాబాద్ గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ మట్టి రవాణా చేసినట్లయితే ఎంతటి వారైనా సరే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## ధాన్యం మిల్లులకు త్వరగా చేరేలా చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** రైతుల దగ్గర కొనుగోలు చేసిన వరి ధాన్యం మిల్లులకు త్వరగా చేరేలా చర్యలు తీసుకోవాలని హవేలి ఘనపూర్ మండల వ్యవసాయ అధికారి నాగమాధురి తెలిపారు. గురువారం హవేలిఘనపూర్ మండలం శంనాపూర్, గంగాపూర్, బ్యాతోల్, తిమ్మాయిపల్లి, ఔరంగాబాద్ వరి కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి నాగమాధురి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యత పరిశీలించి ప్రతి రైతు వరి ధాన్యం మిల్లుకు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరపాలని సిబ్బందికి సూచించారు. కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.ఆమె వెంట రైతులు ఉన్నారు.

## ప్రజల కోసమే అగ్నిమాపక శాఖ పనిచేస్తుంది



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** అగ్నిమాపక సిబ్బంది ప్రజల కోసమే పనిచేస్తుందని మా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫైర్ ఆఫీసర్ ఎండి అబ్దుల్ రహీం అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా గురువారం ములుగు పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీస్‌లో వంట గ్యాస్ ద్వారా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు, అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక విన్యాసాలను ప్రదర్శించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ములుగు అగ్నిమాపక కేంద్రం సెల్ నెంబర్ 8712699210, 8712699211 లేదా 101కి సమాచారం అందించాలన్నారు. అగ్ని ప్రమాదంలో ఎటువంటి వస్తువులు కాలుతున్నవో స్పష్టంగా తెలుపాలన్నారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి కంగారు పడకుండా అగ్ని ప్రమాదాన్ని నివారించాలి, అలాగే అగ్ని ప్రమాదంలో మరణించిన అగ్నిమాపక సిబ్బంది ఆత్మ శాంతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి మహేశ్వర్ ఎల్ఎఫ్, డిఓపి రమేష్, జె సురేందర్, బి ధన్‌సింగ్, మేనేజర్ చంద్ర ప్రకాష్‌రెడ్డి, గ్యాస్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామనామ స్మరణాలతో మారుమోగిన ఆలయాలు



కనులపండుగగా రాములోరి కళ్యాణం

**ప్రజాపక్షం/చిట్యాల :** మండలంలోని చిట్యాల, గోపాలపురం, చల్లగరిగ, జూకల్, జడలు పేట, నైన్ పాక తదితర గ్రామాలలో బుధవారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆలయాల ఆవరణములో భక్తుల కోలాహలం తో సందడి చేస్తూ వేద పండితులతో రామనామ సంకీర్తనలతో వేదమంత్రాల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మండపాలలో ఆశీనులైన దేవతామూర్తుల కళ్యాణ సన్నిధిలలో చిట్యాల ఆలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, స్థానిక ఎస్సై శ్రవణ్ కుమార్ సుస్మిత దంపతులు, గోపాలపురం ఆలయంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ సుజాత, డిఈఈ అజ్మీర సురేష్ నాయక్ కాంత దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు అకినపల్లి వీరన్న, ఆలయ కమిటీ చైర్మన్ పాలిక శంకరాచార్యులు, చల్లగరిగ లో డాక్టర్ అజ్మీర రాజు నాయక్ సారిక, డాక్టర్ నగేష్ దంపతులు, గోటి తంబ్రాల కార్యసాధకుడు కన్నబోయిన రాజయ్య యాదవ్, జూకల్ లో ఎంపీటీసీ జంబుల తిరుపతి, బుస స్వామి దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ దొంతి రాంరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర నరేందర్ తదితర ఆలయాల చైర్మన్లు గ్రామాల పెద్దలు ప్రముఖులు భక్తులు ప్రజలు కనుల పండుగ గా జరిగిన సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** సిఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ ఇన్‌చార్జి సూర్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ, ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమానికి విచ్చేస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా ములుగు నియోజకవర్గ పరిధిలో నుండి ముఖ్య కార్యకర్తలు, నాయకులు భారీగా కదిలి రావాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ సీతక్క ఆదేశాలతో ములుగు ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ, మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ ఇన్‌చార్జి ధనసరి సూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సభకు ముఖ్యులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు రవిచందర్, ఓబిసి పార్లమెంట్ ఇన్‌చార్జి వంగ రవి యాదవ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, పట్టభద్రుక్షుడు చింతనిప్పుల బిక్షపతి, మండలాధ్యక్షుడు చాంద్ పాషా, ములుగు మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షుడు, ముఖ్య నాయకులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డెన్‌ను తొలగించాలి




**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో మండల అధ్యక్షుడు రవితేజ మాట్లాడుతూ 25 గ్రామ పంచాయితీ లో ముఖ్యంగా తిమ్మంపేట చుంచుపల్లి బ్రాహ్మణ పల్లి కోమటిపల్లి దోమెడ గల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో అన్ని వసతులు చూసుకునే వార్డెన్లు సరైన సమయానికి రాక వర్కర్లు వార్డెన్ లుగా మారుతున్నారు. వాస్తవానికి మేము వెళ్లిన చోట ఒక్క వార్డెన్ ఉండదు వార్డెన్ పేరు తెలియదు ఎవ్వరో వచ్చి మేము నేను వార్డెన్ అంటారు నీకు ఐడి లు ఉంటాయి చూపియండి అంటే ఎదురు సమాధానం చెపుతున్నారు కానీ దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుంది చెప్పుకుంటు పోతే చాలా భారతం ఉంది కానీ మండలంలో విద్య శాఖ అధికారి పలు హాస్టళ్ళమీద తనిఖీలు చేసి ఎవ్వరు అక్రమంగా విధులు నిర్వహించిస్తున్నారో వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి హాస్టల్లో ఒకరి పేరుమీద మరొకరు పనిచేస్తున్నారు. ఏటూరునాగారం ఐటిడిఎ పరిధిలో ఉన్నా గిరిజన పాఠశాల లో ఇదే తాతంగు మండలంలో ఏంఈఓ అరికట్టాలి లేక పోతే ఎస్ఎఫ్ఐ అధ్యర్యంలో ముకుమ్మడిగా హాస్టల్ వద్ద ఉద్యమానికి వెనుకాడబోమని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బాలు మహేష్ సింహాద్రి పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులవద్ద కనీస వసతులు కల్పించాలి



**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మండలంలో పని చేస్తున్న కూలీలకు కనీస వసతి సౌకర్యాలు కల్పించడం లేదు అని బిజెపి మండల అధ్యక్షుడు పల్నాటి సతీష్ అన్నారు. కనీసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నీళ్లక్యాన్ టెంట్లు డమ్ములు గద్ద పారలు మెడికల్ కిట్లు ఇటువోయే ఇవన్నీ ఏమి కానరావు అసలు మతాలబు ఏంటో అర్థం కావడంలేదు పట్టించుకునే అధికారులు కరువయ్యారు. ఫీల్డ్ అధికారిని అడిగితే పై నుంచి రావటం లేదు అంటున్నారు. నాపై అధికారులు ఉన్నారు. వాళ్ళను అడగండి అంటున్నారు. గతంలో పని చేసిన కూలీలకు 50 శాతం రూపాయలు రాలేదు వాటికీ సమాధానం చెప్పే వారు లేరు మండల అభివృద్ధి అధికారి చొరవ తీసుకోని గతంలో పనిచేసిన ఉపాధి హామీ కూలి రూపాయలు ఇప్పించాలి. లేకుంటే ఏంపిడిఒ ఆఫీస్ ముందు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి రాంకి, బీజెవైఎం మండల అధ్యక్షుడు గుండు రాజేష్, లింగంపెల్లి శ్రీనివాస్ సుబ్బారావు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** బిజెపి ఎంపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మద్దినేని తేజరాజు అన్నారు. గోవిందరావుపేట మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. గోవిందరావుపేట గ్రామంలో బిజెపి అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని గడప గడపకు తిరుగుతూ నరేంద్రమోదీ పథకాలు, అవినీతి రహిత పరిపాలన దేశం గర్వించే విధంగా పరిపాలన చేస్తున్నటువంటి నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరచాలని ప్రజలను కోరుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కర్ర సాంబశివరెడ్డి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అంతిరెడ్డి రమాదేవి, శక్తి కేంద్రం ఇన్‌చార్జి వలపుదాసు రవిశంకర్, బూత్ కమిటీ అధ్యక్షులు కడియాల నరేంద్రబాబు, కమటం కిరణ్‌కుమార్, సీనియర్ నాయకులు అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కందల రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలో ఆర్యవైశ్యుల సేవలు వెలకట్టలేనివి

### వాసవి క్లబ్ సేవలు మరింత విస్తృతం చేయాలి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఆర్యవైశ్యులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో వాసవి క్లబ్ గజ్వేల్, ప్రజ్ఞాపూర్ ఆధ్వర్యంలో కీర్తి శేషులు గంగిశెట్టి రాజేశం పోచమ్మల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి బిక్షపతి గుప్తతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాలు, ఆకలి తీర్చుతున్న అమావాస్య అన్నదానం, అంబలి కేంద్రాలు తదితర నిర్వహిస్తున్న వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం నేతలను ఆయన అభినందించారు. సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని, ఇందుకు మన వంతు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. సమాజంలో సేవా కార్యక్రమాల ద్వారా ఆర్యవైశ్యులకు గౌరవం, గుర్తింపు ఎంతో ఉందని, సంపాదించడం కాకుండా పరోపకారం చేయడం కూడా వారికే సాధ్యపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ గుప్త, ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్ గుప్త, ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం బాధ్యులు సూర ఆంజనేయులు గుప్త, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ సత్యనారాయణ గుప్త, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య గుప్త, సంఘ



బాధ్యులు కైలాస ప్రభాకర్, కైలాస ప్రశాంత్, చందా నాగభూషణం, కాశీనాథ్, రవీందర్, నిర్వాహకులు గంగిశెట్టి వెంకటేశం గుప్త, బాలయ్య, భాస్కర్ గుప్త, సంతోష్ కుమార్ గుప్త, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మోహన్నగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిఎంసి మీడియా సెంటర్ పరిశీలన



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికలు 2024 లో భాగంగా ఏర్పాటు చేసిన ఎంసిఎంసి మీడియా సెంటర్ ను జిల్లా వ్యయ పరిశీలకుడు సునీల్ కుమార్ రాజ్ వాన్ని పరిశీలించారు. గురువారం కలెక్టరు కార్యలయం లో ఏర్పాటు చేసిన ఏంసిఎంసి మీడియా సెంటర్ ను వ్యయ పరిశీలకులు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో పరిశీలించారు. జిల్లాలో చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన, సిసి కెమెరాల రికార్డింగ్ పనితీరు ను పరిశీలించారు. సి విజిల్ లో వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారాలు, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి టీమ్ పనితీరు, మీడియాలో వచ్చే వార్తలు, పేడ్ న్యూస్, పత్రికాప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బ్యాంక్ అకౌంట్ సమాచారం, ఒకేసారి పెద్ద మొత్తం లో డబ్బు జమైన వారి అకౌంట్ సమాచారం, వాటి వివరాలు, జిఎస్టీ ఆకౌంట్ లా వివరాలు ,ఇప్పటివరకు సీజ్ అయినా డబ్బు, మద్యం, నమోదు అయిన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మాధన్నపేట చెరువులో మొసలి లభ్యం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలంలోని మాధన్నపేట చెరువులో మత్స్యకారులు చేపలు పడుతుండగా ఆచేపల వలలో మొసలి పిల్ల వచ్చింది. వెంటనే మత్స్యకారులు ఆమొసలిని తాళ్లతో బంధించి ఫారెస్టు అధికారులు సమాచారం అందించారు. డిఆర్ఓ మోహన్ నాయక్, బిట్ ఆఫీసర్ వెంకన్నలు మాధన్నపేట చెరువు వద్దకు చేరుకోని ఆ మొసలిని స్వాధీనం చేసుకోని పాకాల సరస్సులో వదిలిపెట్టారు. నర్సంపేట పట్టణానికి అనుకోని మాధన్న పేట చెరువు ఉండడంతో పట్టణ వాసులు ఎక్కువ సంఖ్యలో మాదన్నపేట చెరువులోకి ఈతకు వెళ్తున్నారు. గత సంవత్సరంలో గుర్తు తెలియని వ్యక్తి మాధన్నపేట చెరువు మొసలిని విడిచిపెట్టడంతో మొసలి భయానికి ఈతకు వెళ్లాలంటే ప్రజలకు భయపడుతుండే వారు. ఆ మొసలిని పట్టుకోని ఫారెస్టు అధికారులకు అప్పగించడంతో ఈతకు వెళ్లే వారు ఊపిరిపీల్చుకున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ కు చెందిన మంగలి శ్రీరాం గత కొంతకాలంగా బాధపడుతూ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించాడు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ నాయకులు జంగం బలరాం గౌడ్, జంగం రమేష్ గౌడ్ వారి తల్లిదండ్రులు జంగం నారాయణ గౌడ్, కిష్టమ్మ జ్ఞాపకార్థం మంగలి శ్రీరాం నర్సింలు కుటుంబానికి తమ వంతు సహాయంగా బియ్యం అందచేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ డెరైక్టర్ మతీన్ భాయి, పట్టణ పార్టీ అధ్యక్షులు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత సర్దార్ ఖాన్, నేతలు ఆంజద్, పంజలా శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

### మున్నూరు కాపులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** సమాజంలో మున్నూరు కాపులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి, గజ్వేల్ ఇన్చార్జి డాక్టర్ ఆకుల నరేష్ బాబు పేర్కొన్నారు. బెజుగామలో గురువారం మున్నూరు కాపు సంక్షేమ సంఘ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. మున్నూరు కాపులు ఐక్యంగా సాగుతూ మరింత సంఘటితం కావాలని స్పష్టం చేశారు. పేద మున్నూరు కాపుల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వివిధ రకాలుగా ప్రోత్సహిస్తుండగా, దాతలు మరింత ముందుకు వచ్చి చేయూత నందించాలని కోరారు. పేద విద్యార్థులను ఆదుకుంటే భవిష్యత్తులో వారు సమాజానికి మేలు చేసిన వారవుతారని, ఇందుకు తనవంతు పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. గత ప్రభుత్వాలు మున్నూరు కాపులను నిర్లక్ష్యం చేయగా, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు సంతోషకరమైనప్పటికీ వెంటనే ఆర్థిక వనరులు సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చందా నర్సింలు, బండ్ల స్వామి, కోశాధికారి గంగిశెట్టి నర్సింలు, గ్రామ కమిటి అధ్యక్షులు బాదే నరసింహులు, ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, కోశాధికారి నక్కిర్త శ్యామ్ కుమార్, గౌరవ అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, నక్కిర్త సత్యనారాయణ, సలహా దారులు నక్కిర్త బాలయ్య, భూమయ్య, ముత్తయ్య, నర్సింలు, దేవేందర్, ఆకుల యాదగిరి, ఆకుల వెంకటేష్, ఉపాధ్యక్షులు గొల్లపల్లి నాగభూషణం, నక్కిర్త కృష్ణ, సంయుక్త కార్యదర్శులు నక్కిర్త నరేష్, గొల్లపల్లి విజయ్ కుమార్, నక్కిర్త నవీన్ కుమార్, నక్కిర్త వెంకటేష్, కమిటి సభ్యులు నక్కిర్త శివ కుమార్, నక్కిర్త శ్రీనివాస్, గొల్లపల్లి భువన చందర్, బాదే పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికుంటను నిర్లక్ష్యం చేస్తున్న పాలకులు




**ప్రజాపక్షం/వాజేడు :** వాజేడు మండలంలోని పూసూరు రిసర్ట్స్‌లో గురువారం దావుద్ అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ ములుగు జిల్లా కమిటీ సమావేశంలో బండారు రవికుమార్ మాట్లాడుతూ వాజేడు మండలంలో మోడికుంట ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారానే మండల ప్రజలకు సాగు, త్రాగునీరు అందించే అవకాశం ఉందని, వ్యవసాయ రంగం అభివృద్ధి అవ్వాలంటే సాగునీరే కీలకమని, వర్షం నీరు ఆధారంగానే రైతులు ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని, 2006 నుండి మోడికుంట ప్రాజెక్టు కోసం ఎదురు చూస్తున్నారని, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించి అనుమతులు లేవనే సాకుతో కాలయాపన చేస్తున్నారని, అనుమతులు 2016లోనే వచ్చి, ప్రజల అభిప్రాయాలు తీసుకొని ఈనాటికి నిధులు మంజూరు చేయకపోవడంతో రైతాంగంపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 36 గ్రామాలకు త్రాగునీరు, 25వేల నుండి 30వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ప్రాజెక్టుని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, గ్యానం వాసు, పొదిల్ల చిట్టిబాబు, కుమ్మరి శ్రీను, వంక రాములు, తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్, దుగ్గి చిరంజీవి, జాగటి చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఒటును అమ్ముకొవద్దు, ఎండ తీవ్రతపై కళాజాళ ప్రదర్శన



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలంలంలో కమలాపూరం తెలంగాణ జంక్షన్‌లో కలెక్టర్ డిపిఆర్ఓ సూచనల మేరకు ఓటు విలువ, వడదెబ్బ జాగ్రత్త లపై మార్త రవి బృందంచే కళాప్రదర్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులందరూ ఓటు నమోదు చేసుకోవాలని అనంతరం ఓటు సద్వినియోగంపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని, ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన ఓటు హక్కును వజ్రాయుధం లాంటిదని,ప్రజాస్వామ్యాన్ని అందుకునే క్రమంలో ఓటు ఆయుధంగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరు దీని సద్వినియోగం చేసుకోవాలని ఓటును నోటుకు అమ్ముకోవద్దని బావి తరాలకు మంచి స్ఫూర్తిని ఇచ్చే విదంగా మనము ఉండాలని తెలియజేశారు. ఎండలు మండుతున్న క్రమంలో వాతావరణ శాఖ హెచ్చరికలు పరిగణలోకి తీసుకోవాలని ప్రజలు ఎండ సమయంలో బయటికి రావద్దని ఎండలపట్ల జాగ్రత్తలు వహించి ప్రభుత్వ సూచనలు పాటించి వరదెబ్బ పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కళాకారులు రాగుల శంకర్, ఈర్ల సాగర్, గోల్కొండ బుచ్చన్న, కనకం రాజేందర్, బోడ కిషన్, రేలా విజయ్, రామంచ సురేష్, అమ్మపాట తిరుపతి, రేలా కుమార్, గోల్కొండ నరేష్, కామెర దీపక్, ఉంద్రాతి భాస్కర్, మొగిలిచర్ల రాము, వాంకు డోతు శ్రీలత, సామ్రాజ్యం శోభలు పాల్గొన్నారు.

## 110 కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు

**ప్రజాపక్షం/నెక్కొండ :** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 110 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి మంజూరు అయినట్లు తహసీల్దారు వేముల రాజకుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనల దృశ్య ప్రజా ప్రతినిధుల ద్వారా చెక్కులు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం నిబంధనల మేరకు లబ్దిదారులు నేరుగా తహసీల్దారు కార్యాలయం కొచ్చి కార్యాలయంలో మా సిబ్బందిచే చెక్కులు తీసుకొని వెళ్ళాలని ఆయన తెలిపారు.

## అంగరంగ వైభవంగా సీతారామ కల్యాణం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు బుధవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ముస్లాపూర్, గడిపెద్దాపూర్, బహిరందిబ్బ, చిల్వర్ గ్రామాల్లో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో బిబీ పాటిల్ కోడలు వచన పాల్గొన్నారు. చిల్వర్ రామాలయంలో సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో నీ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీ సీతారామ కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగా వేద పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం నుండి వెంకటేశ్వర ఆలయంలో రాములోరికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం నిర్వహించారు.

## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం/కొహెడ :** సిద్దిపేట జిల్లా కొహెడ మండలంలోని తీగలగుంటపల్లి గ్రామంలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సనత్‌రెడ్డి చలివేంద్రం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ కొహెడ మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, సభ్యులు కార్తీక్, ఆదిత్య, ప్రశాంత్, వివేక్, అంజి, కిషోర్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేటలో ఘనంగా వెంకటేశ్వర స్వామి జాతర

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేటలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఘనంగా వెంకటేశ్వర స్వామి జాతర జరుగుతుంది. బుధవారం జాతర బండ్ల ఊరేగింపు నిర్వహించగా, గురువారం సాయంత్రం బోనాల ఊరేగింపు కనుల పండుగగా జరిగింది. గ్రామ శివారులో గల గుట్టపై వెలసిన వెంకటేశ్వర స్వామి వీరభద్ర స్వామి మల్లికార్జున స్వామిని భక్తులు భారీ సంఖ్యలో దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కీర్తిశేషులు ధర్మారెడ్డి జ్ఞాపకార్థంగా వారి తనయులు నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు పద్మవ్యూహం ఏర్పాటు చేశారు. భక్తులు ఈ పద్మవ్యూహంలో తిరిగి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఎంపీటీసీ ఆకులశ్రీనివాస్, గజవాడ రాజేశ్వర్, భూమ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నిట్టలాక్ష్మప్ప, బిజెపి సీనియర్ నాయకులు సుంకరి కిష్టయ్య బి కొండ రాములు, మండల కో ఆప్షన్ గౌస్, దోమకొండ కిషన్ రెడ్డి, నరేందర్ గౌడ్ లు వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా భారీ ఏర్పాట్లు చేశారు. స్వామి వారి గుట్ట మెట్లకు ఇరువైపులా రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో గుట్ట మొత్తం రంగుల లైటింగ్ తో



మెరిసిపోయింది. శుక్రవారం నాడు రాత్రి అగ్ని గుండాలు, శనివారం రాత్రి రథోత్సవ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు రాత్రి జాతరలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బిజెపి



**ప్రజాపక్షం/టేక్మాల్ :** బిజెపి నాయకులు గురువారం లాభార్తి సంపర్క్ అభియాన్ మరియు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను కలిసి వాటి వల్ల పొందిన ప్రయోజనాలను ముందు రాబోయే పథకాల ద్వారా వచ్చే ప్రయోజనాలను గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించి పార్టీకి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధిరాములు, ఉపాధ్యక్షులు వడ్డె రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు, యువమోర్చా అధ్యక్షులు పవన్ పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి పదివేల విరాళం అందజేత



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి గురువారం ఆవంచ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ జక్కుల వెంకటేశం తన వంతు సహాయంగా పదివేల 10.116 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కరుణాకర్, ఎంపీటీసీ శోభ విజయకుమార్, గ్రామస్తులు మధుసూదన్ రెడ్డి, నాగులు, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఎ



**ప్రజపక్షం/పాపన్నపేట :** మండల కేంద్రం పాపన్నపేటతో పాటు లక్ష్మీ నగర్ లో ఉన్న ఓ ఫంక్షన్ హాల్లలో గురువారం గాంధారి పల్లికి చెందిన మత్తమాల నర్సింలుసద్గుణ దంపతుల కుమారుడి వివాహానికి, అలాగే కుర్తివాడకు చెందిన మంగలి బొందయ్యనాగమ్మ దంపతుల కుమార్తె వివాహాలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోవింద నాయక్, ఎంపీటీసీలు ఆకుల శ్రీనివాస్, రమేష్ గౌడ్, ఏడుపాయల ఆలయ పాలకమండలి మాజీ డైరెక్టర్ జ్యోతి అంజి రెడ్డి, నాయకులు నరేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## వైభవంగా... రాములోరి కల్యాణం

### కనుల పండువగా శ్రీరామనవమి వేడుకలు

**ప్రజాపక్షం/అక్కన్నపేట :** సత్యవాక్కు పరిపాలకుడైన శ్రీరాముని జన్మదినం శ్రీరామనవమి సందర్భంగా బుధవారం సీతారాముల కల్యాణోత్సవాన్నీ హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.అంతటా సీతారాముల కల్యాణోత్సవాన్నీ నిర్వహించడంతోపాటు అన్నదాన కార్యక్రమాలు ,శోభాయాత్రలు వైభవంగా నిర్వహించారు.వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు.అక్కన్నపేట మండల కేంద్రంలోని శివాలయంలో వేద పండితులు నాగిళ్ళ లక్ష్మణ మూర్తి,అంతకపేటలో రాములోరి గుట్ట వద్ద నిర్వహించిన కల్యాణోత్సవంలో పండితులు పవన్ తమ వేద మంత్రోచ్ఛరణల మధ్య సీతా సమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఆలయాలకు తీసుకొచ్చి కన్నుల పండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ వేడుకల్లో తాజా మాజీ సర్పంచులు ముత్యాల సంజీవరెడ్డి, కాశబోయిన యాదగిరి, ఎంపిటిసి సభ్యులు పెసరు సాంబరాజు, కంది రజిత శ్రీనివాస్‌రెడ్డి, భక్త బృందం చందుపట్ల నాగరాజు, చెరుకు సంపత్, కాశబోయిన సమ్మయ్య, సూరంపెల్లి గౌతమ్, బుడిమె సురేష్, కాశబోయిన రమేష్, సుమన్, సదయ్య, సదయ్య, యాదగిరి, జంగపెల్లి శ్రీనివాస్, కోల లక్ష్మారెడ్డి, బదనాపురం మొగిళి పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** గత అసెంబ్లీ అన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని బిఆర్ఎస్ జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగనే రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల పంట రుణాలను మాఫి చేస్తామని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఏర్పటై ఐదు నేలలు గడుస్తున్న పంట రుణం మాఫిపై భిన్న ప్రకటనలు చేయడం విడ్డూరకరమన్నారు. రెండు వేల పింఛన్లకు బదులు నాలుగు వేల ఫించన్లు అందజేస్తామన్నా హామీ ఏమైందని ప్రశ్నించారు. న ఏటి ఎవరకు రైతు పేట్టు బడి సాయం అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో త్రాగు, సాగునీరు అందక ప్రజలు ఆంధోళనకు గురవుతుంటే సిఎం రేవంత్‌రెడ్డి మాత్రం డిల్లీ యాత్రలతో బిజిబిజీగా ఉన్నారని ఎద్దవ చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు కానీ హామీలిచ్చి గద్దే నేక్కినప్పటీకి, మల్లి తప్పుడు వాగ్ధానాలతో లోకసభ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి గెలిచేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఐదు నేలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు హరి గోస పడుతున్నారని, ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బంగపాటు తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన అమలు కానీ హామీలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ ఓటర్లను చైతన్యం చేస్తుందని ఆయన అన్నారు. అనతి కాలంలోనే అధికార కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నేలకొందన్నా రు. మెజార్టీ పార్లమెంటు స్థానాలు గేలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ పని చేస్తుందని తెలిపారు.

## నేడు ఆవంచలో వీరాంజనేయ బొడ్డురాయి ప్రతిష్ట మహోత్సవాలు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో నేటి నుండి మూడు రోజులపాటు వీరాంజనేయ ప్రతిష్ట మహోత్సవాలు జరుగుతాయని, ఈ మేరకు ఈ నెల 19 శ్రీ వీరాంజనేయ శివ పంచాయతన సహిత నాభి శిల (బొడ్డు రాయి) ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గ్రామ తాజా మాజీ సర్పంచ్ కరుణాకర్ తోపాటు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రతిష్టా మహోత్సవానికి శ్రీ శ్రీ మాధవానంద స్వామి సరస్వతి స్వామి హాజరవుతున్నట్లు తెలిపారు. భాగంగా మొదటి రోజు 19న గణపతి పూజ పుణ్యా వచనం ధ్వజారోహణం గోపూజ మండపారాధన దీక్షాధారణ స్వామి వారి విగ్రహ ఊరేగింపు జలాధివాసం తో పాటు తీర్థప్రసాద వితరణ రెండవ రోజు 20 న ఉదయం నుండి సర్వతోభద్ర వాస్తు యోగిని మండపారాధన అగ్ని ప్రతిష్ట మహాస్థానం సాయంత్రం మన్యుసూక్త రుద్ర హవనము పలాపుష్ప ధాన్యాశయ్యది నివాసము రాజోపచార పూజలు మూడవరోజు 21న ఆవాహిత దేవతారాధన గర్త సంస్కారం శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి ఆశీస్సులచే వీరాంజనేయ శివ పంచాయతన ధ్వజస్తంభ నాభి శిలా యంత్ర ప్రతిష్ట మూర్తి ప్రతిష్ట అనంతరం పూర్ణాహుతి శాంతి కళ్యాణం మహదాశిర్వచనం తీర్థప్రసాదాల వితరణ వంటి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఆ వంచలో జరిగే ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి వీరాంజనేయ స్వామి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కరుణాకర్ తో పాటు మధుసూదన్ రెడ్డి, లొంక జగన్, జనార్ధన్ రెడ్డి, రాజపేట విజయకుమార్, రఘువీరా రెడ్డి, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు భారీ షాక్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బుధవారం నిజాంపేట మండలంలోని నార్లాపూర్ సర్పంచ్ అమరసేనా రెడ్డి, చల్మెడ సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, రజాక్ పల్లి సర్పంచ్ నాగరాజు లతో పాటు నిజాంపేట ఎంపిపి సిద్ధిరాములు, తిప్పన్నగుల్ల మాజీ సర్పంచ్ యాదగిరి లతో పాటు గురువారం రోజున ఇద్దరు ఎంపీటీసీలు లద్ద సురేష్ లంబాడీ లలిత రవి తో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో పూర్తిగా అవినీతి మయం అయ్యిందని, ఏ పల్లె చూసినా అభివృద్ధికి నోచుకోలేక పోయిందని వారు విమర్శించారు. నేడు ఎమ్మెల్యే గా గెలుపొందిన డా॥ మైనంపల్లి రోహిత్ వంద రోజుల్లోనే చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. అదే విధంగా మా పార్టీ యొక్క కార్యకర్తలు, నాయకులను సైతం త్వరలోనే నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి సమక్షంలో చేర్పిస్తామని గట్టి హామీ ఇచ్చారు.

## లోకసభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

### సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** లోకసభ ఎన్నికలు ఫ్రీ, పెయిర్ ఎన్నికలు నిర్వహణకు జిల్లా యంత్రాంగంతో కలసి అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ తెలిపారు.ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధునిక సాంకేతికత ఉపయోగించి ఎన్నికలు నిర్వహించటం జరుగుతుందన్నారు. సమస్యత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర,పారామిలిటరి దళాలతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పారదర్శకంగా, నిస్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గురువారం కమిషనరేట్‌లో విలేఖరులతో మాట్లాడుతూ జిల్లా పరిధిలో 11 ఫ్లయింగ్ స్కాడ్ టీం, 13 స్టాటికల్ సర్వలైన్ టీమ్స్, 26మోడల్ కండక్టు టీం,సరిహద్దుల్లో 8 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్‌లో 1009 పోలింగ్ కేంద్రాలు, 151 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు, 858 నార్మల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. జిల్లాలో వంటిమామిడి, జగదేవ్‌పూర్, బేగంపేట పోలీస్‌స్టేషన్, భూంపల్లి అక్బర్‌పేట, అనంగసాగర్, జక్కాపూర్ , అక్కన్నపేట, ముస్తాల టీలు ఏర్పాటు చేశారు. బస్వాపూర్, నాగులబండ, శిలాజీనగర్ ,ఐనాపూర్ స్టాటికల్ సర్వేలైన్స్ చెక్‌పోస్టు, హెడ్‌కానిస్టేబుల్స్ , కేంద్రబలగాలు 24 గంటల పాటు తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం ఉత్సవం

**ప్రజాపక్షం/రేగోడు :** మండల లోనే ఆయా గ్రామాల్లో ఆలయ ఆవరణంలోని సీతారాముల కళ్యాణం ఉత్సాహం కలాటి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎండకు తల్లడిల్లుతున్న ఉపాధి హామీ కూలీలు

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ఎర్రటి ఎండలకు తల్లడిల్లుతున్న ఉపాధి హామీ కూలీలకు నీడ సౌకర్యం కల్పించాలని డి బిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమంలో బాగంగా గజ్వేల్ మండంల అక్కారంలో గురువారం ఉపాధి హామీ కూలీల పని ప్రదేశానికి వెళ్ళిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ఉపాందుకోగా, కూలీలు ఎండల తీవ్రతతో అవస్థల పాలవుతున్నట్లు చెప్పారు. పని దగ్గర నిలువ నీడలేక ఎండ వేడిమికి ఉపాధి కూలీలు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. పని దగ్గర నీడ, నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అరకొర ప్రాథమిక చికిత్స బాక్సులు ఉన్నప్పటికీ ప్రయోజనం లేదని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులు నడుస్తున్న క్రమంలో కనీస సౌకర్యాలు కల్పించి కూలీల హక్కులు కాపాడలని పేర్కొన్నారు. కూలీలకు పని ముట్లు, పనికి తగ్గ వేతనం సకాలంలో అందించి కూలీల సమస్యలు పరిష్కరించాలని వివరించారు.

# పోరాటాల జెండాను ముద్దాడి.. కోరగుట్టలో నేలరాలిన ఉద్యమ తారలు

**ఎన్కౌంటర్లో అసువులు బాసిన సిరిపల్లి దంపతులు**

**ముగిసిన సుధాకర్ అలియాస్ శంకర్రావు ప్రస్థానం**

**ప్రజాపక్షం/చిట్యాల :** చత్తీస్‌గడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా లోని ఉత్తర్ బస్తార్ ప్రాంతంలోని చోట్టె బేటియా పోలిస్ స్టేషన్ పరిధిలోని కోరగుట్ట దట్టమైన అడవుల్లో మంగళవారం కేంద్ర బలగాలకు నక్సలైట్లకు జరిగిన భారీ ఎన్కౌంటర్లో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన సిరిపెల్లి సుధాకర్ అలియాస్ మురళి అలియాస్ శంకర్రావు 25 సంవత్సరాలు అజ్ఞాత ఉద్యమ ప్రస్థానం ముగిసింది. సుధాకర్ అతని సతీమణి సుమన ఆలియాస్ రజిత పోరాటాల జెండాను ముద్దాడి పచ్చని అడవిలో ఎర్రని నెత్తుటి ముద్దలై నేల రాలిన ఉద్యమతారాలు గత మూడు రోజులుగా అక్కడి పోలీసులు ఎన్కౌంటర్ అయిన పూర్తి వివరాలు కుటుంబ సభ్యులకు తెలుపకపోవడంతో కుటుంబ సభ్యులు ఎట్టకేలకు బుధవారం మీడియా కథనాల ద్వారా తెలియడంతో చల్లగరిగ గ్రామంలో ఎన్కౌంటర్లో అసువులు బాసిన సుధాకర్ చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకొని గ్రామస్తులు కన్నీటిపర్యంతమయ్యారు. బుధవారం శంకర్రావు బంధువులు కుటుంబ సభ్యులు చల్ల గరిగ గ్రామం నుండి చత్తీస్గడ్ లో కాంకేర్ జిల్లా ఆసుపత్రికి వెళ్ళగా మావోయిస్టు నేత కాంకేర్ ప్రాంత సిపిఐ మావోయిస్టు కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యుడు సుధాకర్, అలియాస్ శంకర్రావు మృతదేహాన్ని శంకర్రావు ముక్కుకు ఉన్న రంధ్రం గుర్తుగా ఏర్పాటు చేశామని శంకర్రావు సతీమణి సుమన అలియాస్ రజిత మృతదేహాలను కొద్ది పాటీ ఆలస్యంగానే కుటుంబ సభ్యులు గుర్తుపట్టగా పోలీసులు పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారని వారి బంధువులు తెలిపారు. సిరిపెల్లి ఉద్యమ దంపతుల మృతదేహాలను స్వగ్రామమైన చల్లగాకు తీసుకు వస్తున్నట్లు సమాచారం. చిన్ననాడే సుధాకర్ ఉద్యమ బాట: భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని చల్లగారిగా గ్రామానికి చెందిన మావోయిస్టు నేత సిరిపెల్లి సుధాకర్ తల్లిదండ్రులు సిరిపెల్లి ఓదెలు రాజ పోచమ్మ దంపతులకు ఒక కుమారుడ ఇద్దరు కూతుర్లు సంతానం కాగా సుధాకర్ ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు చల్లగరిగా పాఠశాలలోనే చదువుతుండగా అప్పటి సిపిఐ ఎంఎల్ మావోయిస్టు పార్టీ కార్య కలాపాలకు ఆకర్షితుడై మిల్టెంట్గా పనిచేసి 1998 సంవత్సరంలో పోలీసులు అరెస్టు చేయగా జైలు జీవితాన్ని అనుభవితు జైల్లోనే అప్పటి ఉద్యమా నేత శాకామూరి అప్పారావు ఉద్యమ పరిజ్ఞానంతో బయటకు వచ్చి 1999లో 9వ తరగతి చదువుతూనే 15 సంవత్సరాలకే మళ్లీ పీపుల్స్ వార్ పార్టీ భూపాలపల్లి ఏరియా కమిటీ దళములో పనిచేసి 2000 సంవత్సరంలో నిజాంబాద్ జిల్లా





బాధ్యుడిగా సుధాకర్ అలియాస్ మురళి పేరుతో బాధ్యతలు నిర్వర్తించాడు. తర్వాత అదిలాబాద్ ఏరియా దట్టమైన అడవి ప్రాంతంలో పీపుల్స్ వార్ వ్యవస్థాపక సైద్ధాంతిక నాయకుడు కొండపల్లి సీతా రామయ్య చార్ మజుందార్ లాంటి ఉద్యమా నేతల వారసుడిగా ఉద్యమంలో సురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ మార్పు చేర్పులపై చత్తీస్గడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా కార్యదర్శిగా బలగాలకు సవాల్ గా మారి కోరగుట్ట దట్టమైన అడవుల్లో కేంద్ర బలగాల ఎన్కౌంటర్లు సిరివెల్లిదంపతుల 26 సంవత్సరాల ఉద్యమ ప్రస్తావన మూసింది. గొల్లుమన్న చల్లగరిగ: ఎన్కౌంటర్లో అసువులు బాసిన పీపుల్స్ వార్ నేత చల్లగరిగ గ్రామానికి చెందిన సిరిపెల్లి సుధాకర్ అలియాస్ మురళి అలియాస్ శంకర్రావు చత్తీస్గడ్ కాంకేర్ జిల్లా ఎన్కౌంటర్లో మరణించి ఇంత దేహాలను గ్రామానికి తీసుకొస్తున్నమనీ తెలవగానే గ్రామస్తులు గ్రామంలో వాడవాడల్లో గొల్లున ఏడవ సాగారు.

# సీతారాముల కల్యాణం...వైభోగం



**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** శ్రీరామనవమి పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రం జీడికల్ శ్రీరామచంద్రస్వామి ఆలయం, నవాబుపేట శ్రీకోదండ రామస్వామి దేవాలయాలలో సీతారాముల కళ్యాణం కమణీయంగా జరిగింది. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు సబితారెడ్డి, లక్ష్మి నారాయణరెడ్డి, సునీత విద్యాసాగర్‌రెడ్డిలు 2వేల మదికి అన్నదానం ఏర్పాటుచేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారులు వంశీ, లక్ష్మి ప్రసన్న, కొండబోయిన రాములు, కుర్రెముల మోహన్, ఉత్సవ కమిటి చైర్మన్ మూర్తి, మైదం ప్రభాకర్, ఆలయ సిబ్బంది భరత్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని లింగాలఘణపురం, నెల్లుట్ల, కొత్తపల్లి, నేలపోగులతోపాటు వివిధ గ్రామాలలో సీతారాముల కళ్యాణ వేడుకలు నిర్వహించారు.

# సీఎం రేవంత్‌రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయం

**ప్రజాపక్షం/జనగామటౌన్ :** రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయమని ఉమ్మడి ఏపీ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని విజయ ఫంక్షన్‌హాల్‌లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరక్టర్ మహ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన జరిగిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మేధావులు, విద్యావంతులు దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని దేశం విచ్చిన్నం కాకుండా ఉండాలంటే లౌకికవాదాన్ని గెలిపించేలా కృషిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఐదు జాతీయ గ్యారెంటీ పథకాలలో పేద మహిళలకు, రైతులకు, యువకులకు, శ్రామికులకు, విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ కన్న పరుశరాములు, అడ్వకేట్ ఎ ఉమాపతి, రిటైర్డ్ తహశిల్దార్ బాగిర్తి వెంకటేశ్వర్లు, నీలం స్వామి, రహమాన్, సదానందరావు, సమాచార హక్కు వికాస సమితి జిల్లా, మండల అధ్యక్షులు నీలం రవి, నీలగోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు సాదుల పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి గూర్చి ఆడ్డదిడ్డగా మట్లాడొద్దు

**ప్రజాపక్ష/వేలేరు :** ఎంఎల్ఎ కడియం శ్రీహరి గూర్చి మాట్లాడే ముందు ఎవ్వరైనా ఒల్లుదగ్గర పెట్టకొని మాట్లాడాలని వేలేరు కాంగ్రేస్ యూత్ మండలఅధ్యక్షుడు ఎండి సద్దాంహుస్సేన్ బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు గురవారం వేలేరు మండలకేంద్రంలోని కాంగ్రేస్‌గ్రామశాఖ అధ్యక్షుడు కారం శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేషంలో సద్దాంహుస్సేన్,పిన్నింటి తిరుపతిరెడ్డి,అక్కల శంకర్ మాట్లాడుతూ గతపదేల్లు బిఆర్ఎస్ పరిపాలనలో ఏఒక్కరోజుకూడా బిఆర్ఎస్ ముఖ్యమంత్రి ఏఒక్కరికీ అపాయింట్‌మెంట్ ఇచ్చిన దాఖలాలు లేకనే బిఆర్ఎస్‌లో జరిగిన అవినీతిఅక్రమాలను సహించలేక ఒక్కోక్కరు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రేస్ పార్టీలో చేరుతున్న తరుణంలో కడియం శ్రీహరి కూడా కాంగ్రేస్ పార్టీలో చేరాడని బిఆర్ఎస్ నాయకులు ధళితబంధు పేరుతోడబ్బులుదోచుకుని ధళితులను మరింత పేదరికంలో నెట్టింది మీపార్టీనాయకులుకాదా అని ప్రశ్నించారు మండలంలోని అక్రమమొరందందాలు,అధికారులను బెదిరించిన దాఖలాలు మీయికావా అని ఎద్దేవచేశారు మీమీగ్రామాలలోని ఎంపిటిసిలు,మాజిసర్పంచ్‌లు,కార్యకర్తలు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రేస్‌లో ఎందుకుచేరారో తెలుసా మీరుచేసిన అవినీతి,మీఅసమర్ధ పాలనపై విసుగుచెంది కాంగ్రేస్‌పార్టీలో చేరుతున్నారని అన్నారు,ఖబద్దార్ బిఆర్ఎస్ నాయకుల్లార మానాయకుడైన కడియం శ్రీహరి గూర్చి మాట్లాడేముందు ఒల్లు దగ్గర పెట్టకొని మాట్లాడాలని హెచ్చరించారు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అథ్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు కార్యక్రమంలో ఎండి సద్దాంహుస్సేన్,కారం శ్రీనివాస్ రెడ్డి,పిన్నింటి తిరుపతిరెడ్డి,బుచ్చిరెడ్డి,అక్కల శంకర్,ఎండి సలీమాలిక్,అక్కల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగిలి రైతు మృతి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** వడదుబ్బ తగిలి రైతు మృతిచెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన ఏదునూరి



మల్లయ్య (70) గురువారం రోజువారి మాదిరిగా తన వ్యవసాయ పొలానికి వెళ్లగా వడదెబ్బకు గురై అస్వస్థతతకు గురయ్యాడు. వెంటనే మల్లయ్యను అతని కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో జనగామ జిల్లాకు తరలించారు. వైద్యులు వెంటనే అతనికి కావాల్సిన చికిత్స అందిస్తుండగానే అతను మృతిచెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు, కూతురున్నారు. వడదెబ్బతో మల్లయ్య అనే రైతు మృతిచెందాడన్న సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టి ముఖ్య నాయకులు ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తంచేశారు.

# కరెంట్ వైర్లు అమర్చిన కేసులో నిందితుల అరెస్టు

**ప్రజాపక్షం/వాజేడు :** అటవీ జంతువుల కోసం కరెంట్ వైర్లు అమర్చిన కేసులో నిందితులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వెంకటాపురం సర్కిల్ సిఐ బండారి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వాజేడు మండలంలోని చింతూరు గ్రామానికి చెందిన కన్నెబోయిన సమ్మయ్య, పూజారి సురేష్ అనే వీరిద్దరూ కలిసి మార్చి నెల 27వ తేదీన మొక్కజొన్న చేనుకు పందులు వస్తున్నాయని వాటిని హతమార్చడానికి మొక్కజొన్న చేను చుట్టు కరెంట్ తీగలను అమర్చారు. కరెంట్ తీగలను పంట రక్షణ కోసం అమర్చడం నేరమని, మనుషుల ప్రాణాలకు కూడా ప్రమాదమని తెలిసి కూడా అమర్చడం వలన ఆ రోజు రాత్రి నీళ్ల కోసం అటుగా వెళ్ళిన ఇట్టం అభినయ్ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై చికిత్స పొందుతూ మరణించడం జరిగిందని, అటవీ జంతువుల కోసం పంట పొలాలలో విద్యుత్ వైర్లు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడిన, ఇతరులకు ప్రాణహాని కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు, సివిల్ కానిస్టేబుల్‌లు ఉన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యం

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్. సూచన ప్రకారం ఏటూరు నాగారం మండలం లోని గంటల కుంట, గుండెంగావాయి, అలిశెట్టి పల్లి గుత్తి కోయ గూడెం లాను చిటమట రఘు, యూత్ జిల్లా కార్యదర్శి ఎండీ గౌస్ సందర్శించడం జరిగింది. వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని మంత్రి దృష్టికి తీసుకుకొని పోయి మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. రఘు మాట్లాడుతూ.మాట్లాడుతూ మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కచేతి



గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం. రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే మన లక్ష్యంగా పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే కేంద్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, పేద ప్రజలందరికీ ఇల్లు కట్టిస్తానని గత ఎన్నికలలో బిజెపి పార్టీ చెప్పిన మాట తప్పింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటరీలు అమలు చేశాం. బిజెపి 10 ఏళ్ల పాలనలో దేశాన్ని లూటీ చేశారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కాల్యాణొత్సవం

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** రాములోరి కల్యాణం... అది లోక కల్యాణం. భక్తకోటి పాల్గొని నేత్రానందంగా చూసి తరించిన అద్భుతమైన ఘట్టం. ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట మండలాల్లోని అన్ని దేవాలయాలతో పాటుగా ధూల్మిట్ట మండలంలోని ప్రసిద్ధ పున్యక్షేత్రం బెక్కల్ రామలింగేశ్వర స్వామి దేవాస్థానంతో పాటుగా, ధూల్మిట్ట మండలకేంద్రంలోని శ్రీరామేశ్వర క్షేత్రం, జాలపల్లి వేణుగోపాల స్వామి ఆలయాల్లో భక్తుల మధ్య కలియూగ నాయకుని కళ్యాణం అంగరంగ వైభవైంగ జరిగింది. స్వామివారి కల్యాణోత్సవానికి గ్రామం తరుపున పట్టువస్త్రాలు, తలంబ్రారులను ధూల్మిట్టలో సాంబరాజు శ్యామల నర్సిహ్మారావు, వనజా, సీతరామరావ్ దంపతులు పాల్గోని సమర్పించారు. జాలపల్లిలో జడ్పిటీసీ గిరికొండల రెడ్డి, ఎంపిటీసీ కళ్యాని కమలాకర్, మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ దంపతులు పాల్గోన్నారు. ధూల్మిట్టలో స్వామి వారి కళ్యాణోత్సవంలో భాగంగా పూజారులు తిగుళ్ళ రామూర్తి శర్మ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కళ్యాణం పూజలో సంకల్పం చేశారు. అంతకుముందు స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అర్చకులు గిరిధర్ శర్మ, నిడిగొండ రామూర్తి, భక్తులు ఆలయ పరిసర ప్రాంతాల్లో ఊరేగిస్తూ మేళతాళాలతో కాల్యాణవేదిక వద్దకు తీసుకొచ్చారు. కళ్యాణం అనంతరం ఆవునూరి రాజ్యలక్ష్మి జగదీష్‌చందర్ దంపతుల ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయత్రం సీతారామచంద్ర స్వామి కళ్యాణ ఉత్సవ విగ్రహాలను కోలాటం, చెక్కభజనలు, రామకీర్తనల మధ్య ధూల్మిట్ట గ్రామంలోని ప్రధాన వీదుల్లో ప్రజల దర్శనార్థం ఉరేగింపు నిర్వహించారు. సీత రాముల వారికి మహిళలు మంగళ హారతులతో నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రముఖులు, భక్తులు పాల్గోన్నారు.

# మావోయిస్ట్సలకు ఎవరూ సహకరించవద్దు

**ప్రజాపక్షం/ఏటూరునాగారం :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గుత్తికోయ గుంపును ఈ గురువారం ఉదయం జిల్లా ఎస్ పి సందర్శించారు. గుత్తికొయా ప్రజలతో జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ, ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరి అందిపుచ్చుకోవాలని అందుకోసం ములుగు జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంట్టుందని తెలియచేసారు. గుత్తికోయ గ్రామపెద్దలతో యువకులతో ఎస్‌పి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు సంఘవిద్రోహులకు ఎవరు ఆశ్రయం కల్పించవద్దని స్వార్ధప్రయోజనాల కోసం ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ అమాయక ప్రజలను రెచ్చకొడుతూ ప్రాణాలను బలిగొంటున్నారని వారిని విశ్వాసించారాదని మారుతున్న సమాజాన్ని బట్టి మారాలని ఎస్ పి తెలియచేసారు.

అనంతరం ఎస్‌పి ఏఎస్‌పి గుత్తికొయా పిల్లలకు బిస్కెట్స్ అందచేశారు.